షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 243 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 15 జులై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 243 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 15 july 2024 PAGES : 8 PRICE : 5/-

# టిడిపిలో వైసిపి ఎమ్మెల్సీలు?

- గత ఐదేళ్లు అధికారాన్ని అనుభవించిన వైసీపీ దారుణ పరాభవంతో 11 సీట్లకు మాత్రమే పరిమితమైంది.
- కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో పూర్తిస్థాయి మెజారిటీతో కొనసాగుతోంది.
- శాసనసభలో ఏ బిల్లు అయినా సులభంగా పాస్ చేసుకునే బలం కూటమికి ఉంది.
- శాసనమండలలోనూ బలం పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.
- గడిచిన ఐదేళ్లు అధికారం ఉన్నప్పటికీ తమను కనీసం పట్టించుకోలేదన్న భావన చాలా మంది ఎమ్మెల్సీలలో ఉంది.
- ఎమ్మెల్యేల ద్వారా టిడిపిలో చేరేందుకు రాయబారాలను పంపుతున్నారు.
- ఇప్పటికే పలువురు ఎమ్మెల్సీలు ఈ మేరకు ప్రయత్నాలు

**విజయవాడ**

రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించిన తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో పూర్తిస్థాయి మెజారిటీతో కొనసాగుతోంది. శాసనసభలో ఏ బిల్లు అయినా సులభంగా పాస్ చేసుకునే బలం కూటమికి ఉంది. గత ఐదేళ్లు అధికారాన్ని అనుభవించిన వైసీపీ దారుణ పరాభవంతో 11 సీట్లకు మాత్రమే పరిమితమైంది. అయితే, వైసీపీకి శాసనమండలిలో మాత్రం బలం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఏవైనా కీలక బిల్లులను పాస్ చేయించుకోవాలంటే శాసన మండలిలో కూడా ఆమోదం తప్పనిసరి. ప్రస్తుత పరిస్థితుల్లో శాసనమండలిలో వైసీపీకి బలం ఉండడంతో అధికార కూటమి ప్రభుత్వానికి కొంత ఇబ్బంది తప్పదు అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కూటమి నేతలు శాసనమండలలోనూ బలం పెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్న పలువురు ఎమ్మెల్సీలపై టిడిపి దృష్టి సారించినట్లు తెలుస్తోంది. గడిచిన ఐదేళ్లు అధికారం ఉన్నప్పటికీ తమను కనీసం పట్టించుకోలేదన్న భావన చాలా మంది ఎమ్మెల్సీలలో ఉంది. అటువంటి వారంతా ఇప్పుడు అధికార తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అటువంటి వారిపైన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి - మిగతా3లో

## మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండేతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం

**ముంబయి**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ముంబయిలో అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ ల వివాహ వేడుకకు హాజరైన సంగతి తెలిసిందే. సీఎం చంద్రబాబు రాత్రికి ముంబయిలోనే బస చేశారు. ముంబయిలోని వర్ష భవన్ లో ఇవాళ మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండేను కలిశారు. చంద్రబాబుకు ఆత్మీయ స్వాగతం పలికిన షిండే... ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ఇరువురి మధ్య సమావేశం జరిగింది. ఎన్డీయే కూటమి భాగస్వాములైన చంద్రబాబు, షిండే పలు అంశాలపై చర్చించుకున్నారు.



## ఏపీలో ఒకేసారి 37 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

**విజయవాడ**

ఏపీలో ఒకేసారి 37 మంది ఐపీఎస్ అధికారులకు స్థానచలనం కలిగింది. తాజాగా బదిలీ అయిన వారిలో పలు జిల్లాల ఎస్పీలు కూడా ఉన్నారు. అయితే, పలువురికి ఇంకా పోస్టింగ్ వేయలేదు. వారిని డీజీపీ ఆఫీసులో రిపోర్టు చేయాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఏపీ సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు - మిగతా3లో



## కర్ణాటకలో పది వేలకు చేరిన డెంగ్యూ కేసులు

- జనవరి నుంచి జులై వరకు 9,000కుపైగా డెంగ్యూ కేసులు నమోదు
- జులై 13 వరకు 66,298 మందికి డెంగ్యూ పరీక్షలు
- గత 24 గంటల్లో కొత్తగా 202 డెంగ్యూ కేసులు నమోదు
- 5,725 మంది పెద్దలకు డెంగ్యూ పరీక్ష నిర్వహించగా 18 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ



## ముడసర్లోవ వద్ద నిర్మాణాలేవీ చేపట్టడంలేదు

- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శర్మ లేఖకు స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ముడసర్లోవ వద్ద జీవీఎంసీ నిర్మాణాలు చేపడుతున్నారన్న శర్మ
- శర్మ లేఖపై జీవీఎంసీ అధికారుల వివరణ కోరిన పవన్ కల్యాణ్
- అలాంటి ప్రతిపాదనలేవీ లేవన్న అధికారులు

## జగన్ హయాంలో క్యాబినెట్ డమ్మీ

- ఉమ్మడి ఏపీతో పాటు నవ్యాంధ్రప్రదేశ్ లో డమ్మీ క్యాబినెట్‌గా వైసీపీ మంత్రులకు ఆ పేరు ఉంది
- గత ఐదేళ్ల కాలంలో తమ సొంత శాఖలపై సమీక్షించిన వారు అతి కొద్ది మంది మాత్రమే
- బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు లాంటి మంత్రులే తమ శాఖలపై సమీక్షలు నిర్వహించగలిగారు
- కానీ మిగతా ఏ ఒక్కరు సమీక్షించిన దాఖలాలు లేవు
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది
- మంత్రులు ఎవరికి వారు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు.



**విజయవాడ**

ఒక ప్రభుత్వం మంచి పేరు తెచ్చుకోవాలంటే యంత్రాంగమే కాదు.. మంత్రులు కూడా కీలకమే. మంత్రులు తమకు అప్పగించిన శాఖలపనితీరును సక్రమంగా నిర్వర్తిస్తే మంచి ఫలితాలు వస్తాయి. కానీ దురదృష్టవశాత్తు గత ఐదేళ్లలో మంత్రులు డమ్మీలుగా మారారు అన్న విమర్శ ఉంది. ఉమ్మడి ఏపీతో పాటు నవ్యాంధ్రప్రదేశ్ లో డమ్మీ క్యాబినెట్ గా వైసీపీ మంత్రులకు ఆ పేరు ఉంది. గత ఐదేళ్ల కాలంలో తమ సొంత శాఖలపై సమీక్షించిన వారు అతి కొద్ది - మిగతా3లో



## ప్రధాని మోదీ వరల్డ్ రికార్డ్

- 'ఎక్స్'లో నెంబర్ వన్
- ఎక్స్‌లో మోదీ ఫాలోవర్ల సంఖ్య 10 కోట్ల మార్కును అధిగమించగా... ఎక్స్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన ప్రపంచ నేతగా ప్రధాని మోదీ
- "నా ఫాలోవర్ల సంఖ్య వంద మిలియన్లు దాటిపోయింది.

## హమ్మయ్య! తెరుచుకున్న పూరీ రత్న భాండాగారం



- ఉదయం ప్రత్యేక పూజలు
- రత్న భాండాగారంలోకి వెళ్లిన 11 మంది
- ఆభరణాలు ఐదు పెట్టెల్లో రహస్యంగా

# టిడిపిలో వైసిపి ఎమ్మెల్సీలు?

-మొదటిపేజీ తరువాయి

చేర్చుకునేందుకు ఆలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్సీలుగా ఉన్నప్పటికీ కనీసం గౌరవం, గుర్తింపు దక్కకపోవడం పట్ల అవమాన భారంతో ఉన్న పలువురు ఎమ్మెల్సీలు ప్రస్తుత అధికార తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సంసిద్ధులవుతున్నారు. ఈ క్రమంలోనే తమకు సన్నిహితంగా ఉండే మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా టిడిపిలో చేరేందుకు రాయబారాలను పంపుతున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్సీలు ఈ మేరకు ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రులను కలిసి తమ ఆలోచనలను వారికి తెలియజేస్తున్నారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్సీలు తెలుగుదేశం పార్టీకి చెందిన కీలక నేతలు, మంత్రులను కలిసి మాట్లాడినట్లు చెబుతున్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం బుధవారం రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అధికారంలో ఉన్న ఐదేళ్లు తమకు ప్రాధాన్యం ఇవ్వలేదని, ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి ఉద్ధరించామన్నట్టుగా చూశారని ఓ ఎమ్మెల్సీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం గమనార్హం. అధికారంలో ఉన్నంతకాలం జగన్ తమతో ఒక్కసారి కూడా ప్రత్యేకంగా కూర్చుని మాట్లాడిన దాఖలాలు లేవని అసంతృప్త ఎమ్మెల్సీలు ప్రస్తావిస్తున్నట్లు చెబుతున్నారు. ఇటీవల ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత మాత్రమే జగన్ తమతో ప్రత్యేకంగా మాట్లాడినట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇప్పుడు కూడా తమ అవసరం వచ్చింది కాబట్టి పిలిచారని, అది కూడా తమ గురించి కాకుండా మండలిలో తన కోసం నిలబడాలని చెప్పినట్లు పలువురు ఎమ్మెల్సీలు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం ఐదుగురు ఎమ్మెల్సీలు తమకు తెలిసిన మంత్రుల ద్వారా టిడిపిలో చేరేందుకు రాయబారాలు నెరపుతున్నారు. ఇదే ఆలోచనలో మరింత మంది ఎమ్మెల్సీలు ఉన్నట్లు చెబుతున్నారు. కొంతమంది టిడిపి మంత్రుల ద్వారా పార్టీలో చేరేందుకు అవకాశం కల్పించాలంటూ కోరుతున్నారు. మరి కొంతమంది వచ్చి కలుస్తామంటూ మంత్రులకు వర్తమానాన్ని పంపిస్తున్నారు. అదే సమయంలో వైసీపీ మద్దతుతో గెలిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీల్లో కూడా ఇద్దరూ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో టచ్ లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. అయితే, ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకునే విషయంలో తెలుగుదేశం పార్టీ ఆచితూచి వ్యవహరిస్తోంది. గడిచిన ఐదేళ్లలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించిన, ఇబ్బందులకు గురి చేసిన వారి విషయంలో మాత్రం తెలుగుదేశం పార్టీ కఠినంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అటువంటి నాయకులను పార్టీలో చేర్చుకునేందుకు చంద్రబాబు కూడా ఆసక్తి చూపించడం లేదని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే తాజాగా వైసీపీలో ఎమ్మెల్సీలుగా ఎన్నికై ఎన్నికల సమయంలో ఆయా స్థానాలకు రాజీనామా చేసి పలువురు టిడిపిలో చేరారు. వీటిలో రెండు స్థానాలకు కొద్ది రోజుల కిందట అధికారులు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే, వైసీపీ నుంచి అభ్యర్థులెవరు నామినేషన్ దాఖలు చేయకపోవడంతో టిడిపి నుంచి సి రామచంద్రయ్య, జనసేన నుంచి హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# జగన్ హయాంలో క్యాబినెట్ డమ్మీ

-మొదటిపేజీ తరువాయి

మంది మాత్రమే. బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ధర్మాన ప్రసాదరావు లాంటి మంత్రులే తమ శాఖలపై సమీక్షలు నిర్వహించగలిగారు. కానీ మిగతా ఏ ఒక్కరు సమీక్షించిన దాఖలాలు లేవు. కనీసం ప్రెస్ మీట్ పెట్టేందుకు కూడా వారు సాహసించలేకపోయారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మంత్రులు ఎవరికి వారు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇది ప్రజల్లోకి బలంగా వెళ్తోంది. 2019 ఎన్నికల్లో జగన్ అధికారంలోకి వచ్చారు. అంతులేని మెజారిటీతో విజయం సాధించారు. కాంగ్రెస్ నాయకత్వంతో విభేదించి తన సొంత ఇమేజ్ తో గెలుపొందారు జగన్. అయితే చంద్రబాబు పాలనా వైఫల్యమో.. లేకుంటే జగన్ వన్ చాన్స్ విన్నపమో తెలియదు కానీ.. రాష్ట్ర ప్రజలు ఆదరించారు. అంతులేని మెజారిటీతో గెలిపించారు. అయితే అది తన విజయమేనని జగన్ భావించారు. వీరెవరి ప్రమేయం లేదని తేల్చేశారు. అందుకే తన అడుగులకు మడుగులొత్తే క్యాబినెట్ ను రంగంలోకి దించారు. సీనియర్లకు మొండి చేయి చూపారు. జూనియర్లతో కథ నడిపించారు. మంత్రులకు సమీక్షలు చేసే అధికారం ఇవ్వలేదు. ప్రస్తుతం మాట్లాడే స్వేచ్ఛ కల్పించలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే బొమ్మరిల్లు తండ్రి మాదిరిగా వ్యవహరించారు జగన్. తాను రివ్యూ నిర్వహించారు. మంత్రులనుపక్కన పెట్టుకున్నారు. వారితో మాట్లాడించే కంటే.. తానే మాట్లాడారు. బయట సకల శాఖామంత్రిగా సజ్జల రామకృష్ణారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. అంతకుమించి ఒక్క పని చేయలేదు. దాని పర్యవసానమేప్రభుత్వ వైఫల్యంగా ప్రజలు భావించారు. ఈ ఎన్నికల్లో దారుణంగా దెబ్బ కొట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు సీఎంగా బాధ్యత చేపట్టారు. పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎం హోదా కల్పించారు. నాలుగు కీలక శాఖలను అప్పగించారు. మరో 24 మందిని తన క్యాబినెట్ లోకి తీసుకున్నారు. కానీ జగన్ లా వ్యవహరించలేదు చంద్రబాబు. మంత్రులకు స్వేచ్ఛ ఇచ్చారు. తమ శాఖలపై పట్టు పెంచుకోవాలని సూచించారు. దీనికి సమయం కూడా ఇచ్చారు. అవసరమైతే శిక్షణ కూడా ఇస్తామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చెప్పుకొచ్చారు. అయితే నాటి జగన్ క్యాబినెట్ ను చూస్తే.. నేటి చంద్రబాబు క్యాబినెట్ ను సరిపోల్చుకుంటే ఎన్నో రకాల మార్పులు తప్పకుండా కనిపిస్తాయి. కొత్త మంత్రుల వాయిస్ కూడా వినిపిస్తుంది. మంత్రులు అంటే రాజకీయ ప్రకటనలకు కాదు.. పాలనాపరమైన అంశాలకని చంద్రబాబు చాటి చెప్పారు. జగన్ హయాంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా కొడాలి నాని బాధ్యతలు చేపట్టారు. ఆయన తన సొంత శాఖ కంటే రాజకీయ అంశాలకే ప్రాధాన్యం ఇచ్చేవారు. రాజకీయ విమర్శలకే పరిమితం అయ్యేవారు. వివాదాస్పదంగా మారారు. సొంత శాఖ ప్రగతి పై ఎన్నడూ సమీక్షించిన దాఖలాలు లేవు. నాటి సీఎం నిర్వహించే సమావేశంలో అగ్ర తాంబూలం అందుకునే వారు. వైసీపీ విధానపరమైన నిర్ణయాలను ప్రకటించడమే కాదు, ప్రత్యర్థులపై విరుచుకుపడే బాధ్యతలను తీసుకునేవారు. అంతకుమించి ఇతర అంశాలను పట్టించుకునే వారు కాదు. చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్, జనసేన అధినేత పవన్.. వీరిని టార్గెట్ చేయడమే తన పనిగా భావించేవారు. జగన్ ప్రాపకం కోసం ఎంత మాటైనా అనేందుకు వెనకడుగు వేసే వారు కాదు. అయితే ఇప్పుడు సీన్ మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మూడు పార్టీల ఉమ్మడి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించింది. మూడు పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు మంత్రులుగా బాధ్యతలు స్వీకరించారు. కొడాలి నాని శాఖను తీసుకుంటే.. ఇప్పుడు అదే శాఖను నాదెండ్ల మనోహర్ చూస్తున్నారు. స్వేచ్ఛగా రివ్యూలు జరుపుతున్నారు. ఆకస్మిక సందర్శనలు చేస్తున్నారు. గోదాములను పరిశీలిస్తున్నారు. పౌరసరఫరాలను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. గతంలో కొడాలి నాని ఇదే శాఖను నిర్వర్తించారు. ఎప్పుడైనా ఇలా చేశారా? సమావేశాలు జరిపారా? ఆకస్మిక సందర్శనలు జరిపారా? అంటే మాత్రం వైసిపి శ్రేణుల నుంచి సమాధానం కరువవుతోంది. క్యాబినెట్లో మంత్రుల తీరుపై స్పష్టత వస్తోంది. నాడు మంత్రులు డమ్మీ కాగా.. నేడు మాత్రం బాధ్యత కనిపిస్తోంది. ఇదే ప్రస్తుతం వైరల్ అంశం గా మారింది. ఇది కదా కావాల్సింది అని నెటిజెన్లు కామెంట్లు పెడుతున్నారు.

# ఏపీకి పరిశ్రమల క్యూ...

**తిరుపతి :** పరిశ్రమలు, పెట్టుబడులు రావాలంటే సుస్థిరమైన ప్రభుత్వం రావాలి. ఆ రాష్ట్రంలో ఆర్థిక, పారిశ్రామిక విధానాలు సైతం ముఖ్య భూమిక వహిస్తాయి. ఆ తరువాతే ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు వాటిని ఆకర్షించగలవు. తెలుగు రాష్ట్రాలను ఒకసారి పరిశీలిస్తే.. పారిశ్రామికవేత్తలను ఆకర్షించే లక్షణాలు కేసీఆర్ హయాంలో కనిపించాయి. లక్షల కోట్ల పెట్టుబడులు, పరిశ్రమలు, ఐటీ కంపెనీలు వచ్చాయి. హైదరాబాదులో ఐటీ రంగానికి చంద్రబాబు బలమైన పునాదులు వేయగలిగారు. కానీ ఆయనను ద్వేషించిన కేసీఆర్ సైతం ఐటి రంగాన్ని వద్దనుకోలేదు. మరింత ముందుకు తీసుకు వెళ్లడం వల్లే తెలంగాణలో పరిశ్రమలు, పెట్టుబడులు, ఐటీ కంపెనీలు వచ్చి పడ్డాయి. అయితే గత ఐదు సంవత్సరాలుగా వైసిపి పరిశ్రమలను ఆకర్షించడంలో విఫలమయ్యింది. దీంతో జీరో ప్రయత్నం నుంచి చంద్రబాబు ప్రారంభించాల్సి వచ్చింది. అందుకే ఆయన గట్టిగానే ప్రయత్నాలు ప్రారంభించారు. ఒక ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలను తర్వాత వచ్చే ప్రభుత్వం గౌరవిస్తేనే ఆ రాష్ట్రానికి విశ్వసనీయత ఉంటుంది. కానీ ఈ విషయంలో ఏపీ నష్టపోయింది. చంద్రబాబుకు పేరు వస్తుందన్న కోణంలోనే అమరావతిని జగన్ సర్కార్ నిర్వీర్యం చేసిందన్న విమర్శలు ఉన్నాయి. కేవలం రాజధానే కాకుండా.. నాడు చంద్రబాబు తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని వ్యతిరేకించారు జగన్. అందుకే పెట్టుబడిదారుల విశ్వసనీయతను కోల్పోయింది ఈ రాష్ట్రం. జగన్ ప్రభుత్వం కూడా పరిశ్రమలు, పెట్టుబడులపై పెద్దగా ఆసక్తి చూపలేదు అన్న విమర్శ ఉంది. దీనికి తోడు చాలా పరిశ్రమలు ఏపీ నుంచి తరలిపోయాయి. దీంతో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రాలేదు. ఇప్పుడు అదే ఏపీకి శాపంగా మారింది. చంద్రబాబు గట్టిగా




ప్రయత్నిస్తున్నా పారిశ్రామికవేత్తలు ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. ముందుగా వారికి ఆంధ్రప్రదేశ్ పై నమ్మకం ఏర్పడితేనే వారు పెట్టుబడులు పెడతారు. ఆ విశ్వాసాన్ని కల్పించే పనిలో పడ్డారు చంద్రబాబు. పారిశ్రామికవేత్తలకు పూర్తి భరోసా ఇస్తున్నారు. రాయితీలు, భూములు కేటాయించేందుకు సిద్ధపడుతున్నారు. పారిశ్రామికవేత్తలను మోటివేట్ చేసేందుకు చంద్రబాబు చేయని ప్రయత్నం అంటూ లేదు. రాజకీయాలకు అతీతంగా పరిశ్రమలను, పెట్టుబడులను ప్రోత్సహిస్తారని చంద్రబాబు పై నమ్మకం ఉంది. కానీ గత ఐదేళ్లుగా జరిగిన నిర్వాకం అందరికీ తెలిసిన విషయమే. అందుకే పారిశ్రామికవేత్తలకు ఒక రకమైన అప నమ్మకం ఏర్పడింది. వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఏర్పడింది. వేల కోట్లు పెట్టుబడులు పెట్టిన వారు.. తరువాత వచ్చే ప్రభుత్వాన్ని సైతం ఊహించగలరు. అప్పుడు కూడా జగన్ లాంటి సర్కార్ వస్తే తమ పరిస్థితి ఏంటని ఆలోచిస్తారు. అందుకే ఇప్పుడు చంద్రబాబు జగన్ ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రారని తరచూ ప్రకటనలు చేస్తున్నారు. నాడు జగన్ చంద్రబాబు సర్కార్ మొదలు పెట్టిన పనులు పూర్తి చేసి ఉంటే ఏపీకి ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. కానీ జగన్ ఐదేళ్లుగా రాజకీయ అంశాలకే ప్రాధాన్యమిచ్చి.. పారిశ్రామిక రంగాన్ని నిర్లక్ష్యంగా విడిచి పెట్టేశారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తానని చెబితేనే చంద్రబాబుని ప్రజలు అధికారంలోకి తెచ్చారు. అదే సమయంలో చంద్రబాబు నుంచి అభివృద్ధిని కూడా ప్రజలు కోరుకుంటున్నారు. సంక్షేమంతో పాటు శాశ్వత అభివృద్ధి పనులు చేపడితేనే ప్రజలు చంద్రబాబును నమ్మే అవకాశం ఉంది. అందుకే చంద్రబాబు తన శక్తి యుక్తులను ఉపయోగిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. అందులో భాగంగా పారిశ్రామిక రంగంపై దృష్టి సారించారు. పరిశ్రమల ఏర్పాటుతోనే ఈ రాష్ట్రం నిలబడగలదని గట్టిగా సంకల్పిస్తున్నారు. అయితే ముందుగా పారిశ్రామికవేత్తలకు ధైర్యం ఇచ్చే పనులు చేస్తున్నారు. ఇవి సత్ఫలితాలు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే 2014లో అధికారంలోకి వచ్చారు చంద్రబాబు. నాడు పారిశ్రామిక విధానాల రూపకల్పన, అమలు చేయడం వంటి వాటి విషయంలో జాప్యం జరిగింది. ఇప్పుడు అటువంటి పరిస్థితి ఉండదని పారిశ్రామికవేత్తలకు భరోసా ఇవ్వడం ద్వారా ఆహ్వానిస్తున్నారు. మరి ఎంతవరకు సక్సెస్ అవుతారో చూడాలి.

## ముడసర్లోవ వద్ద నిర్మాణాలేవీ చేపట్టడంలేదు



పరిపాలనకు కొత్త అయిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. తాజాగా, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ రాసిన లేఖపై పవన్ కల్యాణ్ స్పందించారు. ముడసర్లోవ వద్ద జీవీఎంసీ నిర్మాణాలు పర్యావరణానికి హాని చేస్తాయని శర్మ తన లేఖలో పేర్కొన్నారు. త్యం వందలాది మంది ప్రజలు సందర్శించే ముడసర్లోవ పార్కు 105 రకాల పక్షులకు ఆవాస ప్రాంతమని, జీవీఎంసీ ఆ పార్కులో భవనాల నిర్మాణానికి సిద్ధం అవుతోందని వచ్చిన వార్తలను ఉటంకిస్తూ... ముడసర్లోవ పార్కును పరిరక్షించాలని శర్మ కోరారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శర్మ లేఖపై పవన్ కల్యాణ్ జీవీఎంసీ అధికారుల వివరణ కోరారు. ముడసర్లోవ పార్కు వద్ద పర్యావరణానికి నష్టం కలిగించే పనులు చేయవద్దని అధికారులకు నిర్దేశించారు. అయితే, ముడసర్లోవ వద్ద నిర్మాణాలేవీ చేపట్టడంలేదని, అలంటి ప్రతిపాదనలేవీ లేవని జీవీఎంసీ అధికారులు పవన్ కు తెలియజేశారు.

## ఏపీలో ఒకేసారి 37 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

-మొదటిపేజీ తరువాయి

జారీ చేశారు. బదిలీ అయిన వారిలో పల్నాడు ఎస్పీ మలికాగార్గ్, బాపట్ల ఎస్పీ వకుళ్ జిందాల్ కూడా ఉన్నారు. వీరిద్దరూ దంపతులు అని తెలిసిందే. తాజా బదిలీల్లో వకుళ్ జిందాల్ ను విజయనగరం జిల్లా ఎస్పీగా, మలికాగార్గ్ ను విజయనగరం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ గా నియమించారు.

| ఐపీఎస్ అధికారి పేరు | బదిలీ అయిన స్థానం |
|---|---|
| 1. ఎస్.సతీశ్ కుమార్ | గుంటూరు జిల్లా ఎస్పీ |
| 2. తుషారు డూడీ | బాపట్ల జిల్లా ఎస్పీ |
| 3. కేవీ మహేశ్వర్ రెడ్డి | శ్రీకాకుళం |
| 4. కె.శ్రీనివాసరావు | పల్నాడు |
| 5. వకుళ్ జిందాల్ | విజయనగరం |
| 6. కేవీ మురళీకృష్ణ | అనంతపురం |
| 7. ఎం. దీపిక | అనకాపల్లి |
| 8. వి.హర్షవర్ధన్ రాజు | కడప |
| 9. వి.రత్న | శ్రీ సత్యసాయి జిల్లా |
| 10. అధిరాజ్ సింగ్ రాణా | నంద్యాల |
| 11. ఎస్వీ మాధవరెడ్డి | పార్వతీపురం మన్యం |
| 12. జి.కృష్ణకాంత్ | నెల్లూరు |
| 13. విక్రాంత్ పాటిల్ | కాకినాడ |
| 14. జి.బిందుమాధవ్ | కర్నూలు |
| 15. అమిత్ బర్దార్ | అల్లూరి సీతారామరాజు జిల్లా |
| 16. ఏఆర్ దామోదర్ | ప్రకాశం జిల్లా |
| 17. డి.నరసింహ కిశోర్ | తూర్పుగోదావరి జిల్లా |
| 18. కె.ప్రతాప్ శివకిశోర్ | ఏలూరు జిల్లా |
| 19. అద్నాన్ నయీం అస్మీ | పశ్చిమ గోదావరి జిల్లా |
| 20. బి.కృష్ణారావు | కోనసీమ |
| 21. వి.విద్యాసాగర్ నాయుడు | అన్నమయ్య జిల్లా |
| 22. ఆర్. గంగాధర్ రావు | కృష్ణా జిల్లా |
| 23. వి.గీతాదేవి | ఇంటెలిజెన్స్ అడ్మిన్ ఎస్పీ |
| 24. గౌతమీ శాలి | ఎన్టీఆర్ జిల్లా డీసీపీ (లా అండ్ ఆర్డర్) |
| 25. అజితా వేజెండ్ల | విశాఖ డీసీపీ–1 |
| 26. తుహిన్ సిన్హా | విశాఖ డీసీపీ–2 |
| 27. ఎల్.సుబ్బారాయుడు | ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ ఎస్పీగా అదనపు బాధ్యతలు |
| 28. మలికాగార్గ్ | విజయనగరం ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ |
| 29. రఘువీరారెడ్డి | డీజీపీ ఆఫీస్ |
| 30. ఆరిఫ్ హాఫీజ్ | డీజీపీ ఆఫీస్ |
| 31. సిద్ధార్థ్ కౌశల్ | డీజీపీ ఆఫీస్ |
| 32. రాధిక | డీజీపీ ఆఫీస్ |
| 33. ఎస్. శ్రీధర్ | డీజీపీ ఆఫీస్ |
| 34. పత్తిబాబు | డీజీపీ ఆఫీస్ |
| 35. మేరీ ప్రశాంతి | డీజీపీ ఆఫీస్ |
| 36. సుమిత్ సునీల్ | డీజీపీ ఆఫీస్ |
| 37. పి. జగదీశ్ | డీజీపీ ఆఫీస్ |

## విశాఖపై చంద్రబాబు ఫోకస్

**విశాఖపట్టణం :** మహా విశాఖ నగరం? తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక నగరం.. సిటీ ఆఫ్ డెస్టినీగా చెప్పే ఈ సాగర నగరం రాజకీయంగా ఎంతో ప్రధానం. ఉత్తరాంధ్రలో కీలక నగరం? రాష్ట్రానికి ఆయువు పట్టు. అందుకే ఈ నగరాన్ని గత ప్రభుత్వం పరిపాలనా రాజధానిగా చేసుకుంది. అదే సమయంలో విశాఖను ఆర్థిక రాజధానిగా మార్చి విశ్వనగరంగా తీర్చిదిద్దాలనేది ప్రస్తుత సీఎం చంద్రబాబు ఆలోచన. గత, ప్రస్తుత ప్రభుత్వాలు వేటికవే విశాఖలో తమ బ్రాండ్ ప్రమోట్ చేసుకోవాలని చూసినా, విశాఖ వాసులు మాత్రం చంద్రబాబు బ్రాండ్‌కే పట్టం కడుతున్నారు. అందుకే చంద్రబాబు ఎప్పుడూ విశాఖను తన మానస పుత్రికగా భావిస్తుంటారు. ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు స్వీకరించిన సీఎం చంద్రబాబు.. సరిగ్గా నెల రోజుల తర్వాత విశాఖలో అడుగుపెట్టారు. ఏదో సాదాసీదా పర్యటనగా కాకుండా? విశాఖ అభివృద్ధే అజెండాగా తన తొలి పర్యటనను మల్చుకున్నారు చంద్రబాబు. విశ్వనగరంగా విశాఖను తీర్చిదిద్దాలనే తన ప్రణాళికను వేగవంతం చేయడంలో భాగంగా తొలి పర్యటనలోనే భోగాపురం విమానాశ్రయ పనులను పర్యవేక్షించారు సీఎం. అటు విశాఖ నగరానికి శాశ్వతంగా తాగునీటి సమస్య పరిష్కరించే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకాన్ని సమీక్షించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రకు తాగు, సాగునీటి సమస్య పరిష్కరించొచ్చనేది చంద్రబాబు ఆలోచన. అందుకే ఒకే సమయంలో అటు పోలవరం ప్రాజెక్టు పనులతోపాటు విశాఖ అభివృద్ధిపైనా దృష్టిపెట్టారు చంద్రబాబు. ఇక తాజాగా విశాఖను ఫిన్‌టెక్ జోన్‌గా అభివృద్ధి చేయాలనే తన భవిష్యత్ ప్రణాళికలను తెరమీదరకు తెచ్చారు చంద్రబాబు. చంద్రబాబు అధికారంలో ఉండగా విశాఖపై ఎప్పుడూ ప్రత్యేక ఫోకస్ చేస్తుంటారు. ఒకసారి సీఎంగా ఉండగా ఒకే ఏడాదిలో 16 సార్లు విశాఖను సందర్శించారంటే విశాఖ నగరానికి ఆయన ఎంత ప్రాధాన్యమిస్తారనేది ఊహించొచ్చు. అందుకే విశాఖవాసులు ఎన్నడూ చంద్రబాబు వెంటే ఉంటామని చాటుతుంటారు. 2019లో రాష్ట్రం మొత్తం టీడీపీ తుడిచిపెట్టుకుపోయినా, విశాఖ నగరంలో నాలుగుస్థానాల్లో గెలిపించి మేమున్నామని భరోసా ఇచ్చారు. ఇక తాజా ఎన్నికల్లోనూ విశాఖలో కూటమికి.. ముఖ్యంగా టీడీపీకి బంపర్ మెజార్టీలు కట్టబెట్టారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గాజువాక ఎమ్మెల్యేను గెలిపిస్తే? మూడో మెజార్టీతో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును గెలిపించారు విశాఖ వాసులు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం

# టార్గెట్ ఉపసర్పంచ్..!

- సింగరాయకొండ ఉపసర్పంచ్ పదవిపై 'దేశం' కన్ను
- ఇప్పటికే ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించిన పచ్చనేతలు
- పార్టీ మారాలంటూ ఒత్తిళ్లు
- రాజీనామా చేస్తే అధికార పార్టీ తరఫున పూర్తి సహకారం
- పదో వార్డు సభ్యుడికి పదవి కట్టబెట్టేలా టీడీపీ నేతల యత్నం
- గత ప్రభుత్వంలో బిల్లులు రాకపోవడం
- పార్టీలో గుర్తింపు లేకపోవడం కారణాలతో
- రాజీనామా చేసే యోచనలో ఉపసర్పంచ్...!





(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 14)

సింగరాయకొండ ఉప సర్పంచ్ పదవిపై అధికార పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు కన్ను పడిందా..అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అసలే రాష్ట్రంలో అధికార పీఠాన్ని చేజిచ్చుకున్న కూటమి ప్రభుత్వం. ఇప్పుడు క్షేత్రస్థాయిలో నాయకులను తమ వైపుగా తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరంగా మొదలుపెట్టిందని పలువురు గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. ఆ కోవలోనే మేజర్ పంచాయతీ అయిన సింగరాయకొండ పంచాయితీ ఉపసర్పంచి పీఠాన్ని ఎలాగైనా దక్కించుకోవాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు అధికార పార్టీ నేతలు. ఉప సర్పంచ్ పదవి పదో వార్డు సభ్యుడికి ఈ పదవి దక్కించుకునే విధంగా తెలుగుదేశం పార్టీ నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**రాజీనామా చేస్తే పూర్తి సహకారం :** సింగరాయకొండ ఉప సర్పంచ్ పదవి ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన షేక్ కరీమున్ అనే మహిళకు ఈ పదవి ఉంది. ఇప్పటికే ఆమె కుటుంబ సభ్యులు వద్దకు వెళ్లి పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు మాటలు కలిపారు. మీరు ఈ పదవికి రాజీనామా చేసినట్లయితే మా అధికార పార్టీ తరఫున మాకు వీలైనంత వరకు పార్టీ తరఫున పూర్తిగా సహాయ, సహకారాలు అందిస్తామని పలువురు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కూడా భరోసా ఇచ్చినట్లు సమాచారం.

**వైసీపీ కోసం త్యాగం :** వాస్తవానికి వైసీపీపై ఉన్న ఉప సర్పంచ్ కుటుంబం ఇప్పటి వరకు వైసీపీ పార్టీ సిద్ధాంతాలకు పార్టీ నియమ, నిబంధనలకు కట్టుబడి ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పట్లో ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఎంతో ఆసక్తిగా ఉండి పార్టీకి ఉప సర్పంచ్ కుటుంబ సభ్యులు చేసిన త్యాగం అంతా ఇంత కాదు.

**నాడు అలుసే కారణమా? :** ఇక్కడ విచిత్రం ఏమిటంటే సింగరాయకొండ మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, అప్పటి ప్రభుత్వం తరఫున ఏ ఒక్క సభ, సమావేశాలకు, జనరల్ బాడీ మీటింగ్‌లకు సైతం ఏ ఒక్క ఆహ్వానం కూడా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తనకు ఆహ్వానం లేదని ఉపసర్పంచ్ షేక్ కరీమున్ తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అప్పటి పాలకులు ఉప సర్పంచ్‌కి ఇచ్చిన విలువ. ఏలే వాడిదే రాజ్యం, దున్నేవాడిదే భూమి అన్నట్లుగా ఉండేది సింగరాయకొండ గ్రామపంచాయతీ పరిపాలన యంత్రాంగం. కనీసం సర్పంచ్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన తాటిపర్తి వనజ పంచాయతీకి ఒకవేళ అందుబాటులో లేనప్పుడు అప్పుడు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇన్‌ఛార్జిగా ఉప సర్పంచ్‌కి బాధ్యతలు ఇస్తారు. అది కూడా లేదు. ఇటు ఆహ్వానం లేక అటు గుర్తింపు లేక అటు చేసిన పనులకి బిల్లు రాక కొట్టుమిట్టాడుతున్న ఉపసర్పంచ్ కుటుంబ సభ్యులు తీవ్రస్థాయిలో పలువురు పై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు పంచాయతీ వారికి మొరపెట్టుకున్నా ఆలకించిన పాపాన పోలేదు. చేసిన పనులకైనా బిల్లులు చెల్లించలేదంటున్నారు. ఇలా పలుమార్లు నమ్మించి నట్టేట ముంచే వారి పట్ల ఎంతవరకు వారిని నమ్ముతాము అని వారి కుటుంబ సభ్యులు తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**పదో వార్డు సభ్యుడికి అప్పచెప్పే యోచన :** ఒకవేళ ఉప సర్పంచ్ పదవికి రాజీనామా చేసిన ఆ పదవిని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నిర్ణయం మేరకు పదో వార్డు సభ్యుడికి ఉపసర్పంచి పదవి బాధ్యతలు అప్పజెప్పే విధంగా దేశం పార్టీ నేతలు ప్రయత్నాల ముమ్మరం చేశారు. అయితే అందులో ఎలాంటి తప్పులేదు. కానీ మేజర్ పంచాయితీ పరిధిలో ఉప సర్పంచ్ పదవి అయినా దేశం పార్టీ నాయకులకు గుర్తింపు ఉండే విధంగా ఆ పదవిని దక్కించుకునే పనిలో నేతలు రాజకీయం స్పీడు పెంచారు. ఏది ఏమైనా వీలైనంత త్వరలో సింగరాయకొండ ఉపసర్పంచి పదవి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థురాలు షేక్ కరీమున్ రాజీనామా చేసే విషయంలో క్లారిటీ గానే ఉన్నట్లు తెలుస్తుంది. (తరువాయి 4లో...)

# సోమశిల డ్యాంని సందర్శించిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు

సోమశిల ఆఫ్రాన్, రక్షణ గోడ, నిర్మాణ పనులు, మరమ్మతులపై సుదీర్ఘ చర్చ

సోమేశ్వరాలయం సందర్శన



(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, జులై 14)

నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలంలోని సోమశిల జలాశయాన్ని రాష్ట్రమంత్రులు నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పాశం సునీల్‌కుమార్, కావ్య కృష్ణారెడ్డి, నెలవల విజయశ్రీ, కాకర్ల సురేష్, కురుగొండ్ల రామకృష్ణ, ఇంటూరి నాగేశ్వరరావు కలెక్టర్ ఓ ఆనంద్, సందర్శించారు. తొలుత స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సోమశిల ఆఫ్రాన్, రక్షణ గోడ, నిర్మాణ పనులు, మరమ్మతులు తదితర ముఖ్య విషయాలపై వారు సుదీర్ఘగంగా చర్చించారు. సోమశిల జలాశయంలోని అఫ్రాన్. రక్షణ గోడ, నిర్మాణ పనులను వారు పరిశీలించారు. జలాశయానికి సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అధికారుల్ని అడిగి తెలుసు కున్నారు. సోమశిల జలాశయ స్థితిగతులను, పెండింగ్ పనులను మంత్రులకు అధికారులు వివరించారు. అనంతరం సోమశిల నుంచి బయల్దేరి స్థానిక సోమేశ్వరాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలకి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.

స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో వచ్చిన వరదల్లో కొట్టుకుపోయిన సోమేశ్వరాలయ ప్రాంతాన్ని పరిశీలించారు. పునః నిర్మాణానికి చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రుల వెంట ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగ్గుమాటి కృష్ణారెడ్డి, (తరువాయి 4లో...)

# రూ.లక్ష వేతనం.. హాజరుకే పరిమితం

విద్యాశాఖా మజాకా..




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జులై 14)

విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి మార్గదర్శకాలు వచ్చే లోపు ఖాళీగా ఉన్న ఎయిడెడ్ ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకునే అవకాశం ఉన్నా జిల్లా అధికారులు పట్టించుకోవడంలేదని సంఘం నాయకులు చెబుతున్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలకు లేదా విద్యార్థులు ఎక్కువగా ఉన్నచోట నియమిస్తే ప్రయోజనం ఉంటుందని సూచిస్తున్నారు. ఎయిడెడ్ విద్యాలయాల వ్యవహారం ఇంకా కొలిక్కి రాలేదు. రూ.లక్షల వేతనాలు పొందుతూ విద్యార్థులు లేని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఖాళీగా కొనసాగుతున్నారు. గత ఏడాదీ ఇదే పరిస్థితి ఉండగా మరో మూడు నెలల్లో విద్యాసంవత్సరం ముగుస్తుందనగా డిప్యుటేషన్పై ఇతర పాఠశాలల్లో నియమించారు. బడుల చివరి రోజున వారందరినీ తిరిగి వెనక్కి పంపారు. ప్రస్తుతం కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమై వారం రోజులు కావచ్చినా వారి సేవలు వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టలేదు. (తరువాయి 4లో...)

# ప్రమాదకరంగ ట్రాన్స్‌ఫార్మర్లు

నిత్యం ప్రజలు, విద్యార్థులు వెళ్లే దారిలో పొంచి ఉన్న ప్రమాదం

పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులు

విద్యుత్ అధికారుల నిర్లక్షంపై ప్రజల ఆగ్రహం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 14)

యర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఐదు మండల కేంద్రాలతోపాటు, పలు గ్రామాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచే ఏర్పాటు చేయక పోవడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. రక్షణ కంచె లేని కారణంగా మూగజీవాలు బలై పోతున్నాయని ప్రజలు చెబుతున్నారు. అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెలు పలు చోట్ల శిధిలావస్థకు చేరడంతో అవి ఎప్పుడు కూలి ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గతంలో ఎన్నోసార్లు తమ సమస్యలను విన్నవించినా విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని మండలంలోని పలు గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఏర్పాటు (తరువాయి 4లో...)

# టీడీపీ సానుభూతిపరుడు పై వైసీపీ నేతలు దాడి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)





పట్టణంలోని టైలర్స్ కాలనీ వద్ద టీడీపీ సానుభూతిపరుడు జాకీర్ షరీఫ్ పై వైసీపీ పట్టణ మాజీ అధ్యక్షులు షేక్ రబ్బానితో పాటు మరో నలుగురు దాడి చేసిన ఘటన పై ఎస్ఐ జి కోటయ్య ఆదివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు టైలర్స్ కాలనీలో డీప్ బోరు పని చేస్తున్న జాకీర్ షరీఫ్‌ను రబ్బాని కుమారుడు తన తండ్రి రమ్మంటున్నాడని పిలిపించాడన్నారు. అక్కడకు చేరుకోగానే రబ్బానీతో పాటు కమల్ సింగ్, సైదా, కిషోర్, మజున్ వలిలు ఇనుప రాడ్డుతో దాడి చేసినట్లుగా బాధితుడు షరీఫ్ తెలిపాడన్నారు. బాధితుడు వీపు పై గాయాలు కావడంతో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందజేయడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లుగా ఎస్ఐ తెలిపారు.

# టార్గెట్ ఉపసర్పంచ్..!

అతి త్వరలో సింగరాయకొండ ఉపసర్పంచ్ పదవి తెలుగుదేశం పార్టీ ఖాతాలో జమ కానున్నట్లు క్లారిటీ గానే ఉంది. దీంతో దేశం నేతలు ఎవరి ప్రయత్నాలు వారు పార్టీ సిద్ధాంతాలకు లోబడి ఉపసర్పంచ్ పదవిని దేశం పార్టీ ఖాతాలో జమ కానున్నదని రాజకీయ విశ్లేషకులు చెప్పుకుంటున్నారు.

**మేము మాత్రం వైసీపీనే..**

ఒకవేళ ఉప సర్పంచ్ తన పదవికి రాజీనామా చేసినా మేము మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటామని, పార్టీకి సేవలు చేస్తామని, పార్టీ మారే ప్రసక్తే లేదంటూ ఖరాకండిగా ఉప సర్పంచ్ కుమారుడు వెలుగు ప్రతినిధితో తెలపడం కొసమెరుపు.

# రూ.లక్ష వేతనం.. హాజరుకే పరిమితం

దీంతో 104 మంది ఉపాధ్యాయులు ఇలా ఖాళీగా ఉన్నారు.

**వేరేచోటకు పంపాలని విన్నవిస్తున్నా**

గతంలో వైసీపీ సర్కారు ఒత్తిడితో ఎయిడెడ్ విద్యాలయాల్లో అరవై శాతం మేర ప్రభుత్వంలో విలీనమయ్యాయి. జిల్లాలో ఇంకా 114 పాఠశాలలు ఆ వ్యవస్థలో కొనసాగుతున్నాయి. అందులోని సిబ్బందికి ప్రభుత్వమే వేతనాలు చెల్లిస్తోంది. గత ఏడాది జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలలు, పదిలోపు పిల్లలున్న బడులను మూసివేసేందుకు నోటీసులు జారీ చేసినా తదుపరి చర్యలు లేక ఇప్పుడు సమస్య నెలకొంది. జిల్లాలోని 30 పాఠశాలల్లో నిబంధనల మేరకు విద్యార్థులు లేరు. వీటిలో మొత్తం 104 ఉపాధ్యాయులు ఉన్నారు. ప్రస్తుతం వీరంతా బయోమెట్రిక్ హాజరుకు మాత్రమే పరిమితమయ్యారు. వీరిలో ఒక్కొక్కరికి సగటున రూ. లక్ష వేతనం చెల్లిస్తున్నారు. అలా నెలకు సుమారు రూ. కోటి వ్యయం అవుతోంది. ఈ నేపథ్యంలో విద్యార్థులున్న పాఠశాలలకు తమను సర్దుబాటు చేసేందుకు కౌన్సెలింగ్ నిర్వహించాలని ఆయా ఉపాధ్యాయులు చాన్నాళ్లుగా కోరుతున్నా విద్యాశాఖ అధికారులు ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు.

**బోగస్ రోల్‌తో కొనసాగింపు**

యర్రగొండపాలెం డీఎంబీసీ ఉన్నత పాఠశాలలో పది మంది ఉపాధ్యాయులు నిరుపయోగంగా ఉన్నారు. ఒంగోలు సెయింట్ థెరెసాలో ఆరుగురు, పుల్లలచెరువు మండలం మానేపల్లిలో నలుగురు, కొమరోలు మండలం నల్లకుంట, గోపనపల్లి బడుల్లో ముగ్గురేసి, దొనకొండ ఇందిరాగాంధీ ఓరియంటల్ స్కూలులో ముగ్గురు, మార్కాపురం శారదా ఎయిడెడ్ స్కూలులో ఇద్దరు, గిద్దలూరు ఎస్పీజీలో ఒకరు ఇలా మొత్తం ముప్పై ఎయిడెడ్ విద్యాలయాల్లో విద్యార్థులు లేకుండానే 104 మంది ఉపాధ్యాయులు కొనసాగుతున్నారు. ఈ పాఠశాలల రద్దుకు ఆయా ఎయిడెడ్ యాజమాన్యాలు సిద్ధం కావడంలేదు. బోగస్ రోల్ నమోదు చేసి రద్దు కాకుండా చూసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై ఓ కమిటీని నియమించి విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. ఆలోగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులను అవసరమైన చోటకు మారిస్తే ప్రభుత్వం చెల్లిస్తున్న జీతాలకు ఫలితం ఉంటుంది.

# సోమశిల డ్యాంని సందర్శించిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు



వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌తో పాటు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఉన్నారు.

**జిల్లాలో మంత్రుల పర్యటన**

సోమశిల జలాశయాన్ని రాష్ట్రమంత్రులు నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి,ఎంపీ వేమిరెడ్డి పరిశీలించారు. సోమశిల జలాశయానికి సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. సోమశిల ఆఫ్రాన్, రక్షణ గోడ, నిర్మాణ పనులు, మరమ్మతులను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. వరదలకు దెబ్బతిన్న సోమేశ్వర ఆలయాన్ని కూడా సందర్శించారు.

**జలాశయాల స్థితిగతులపై అధికారులతో మంత్రుల సమీక్ష**

**అభివృద్ధి, తక్షణమే చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం**

నెల్లూరు జిల్లా రాపూరు మండలం కండలేరు జలాశయాన్ని, రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, కలెక్టర్ ఓ ఆనంద్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు కండలేరు జలాశయ పరిస్థితి, స్థితిగతులను ఇరిగేషన్ అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కండలేరు జలాశయ అతిధి భవనంలో, సంబంధిత అధికారులు మంత్రులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఇరిగేషన్, సోమశిల, కండలేరు జలాశయాలపై రివ్యూ చేపట్టారు. గత ప్రభుత్వంలో నిలిచి పోయిన పనులను వెంటనే గుర్తించి, వాటిని త్వరితగతి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

# ప్రమాదకరంగ ట్రాన్స్‌ఫార్మర్లు

చేసిన ఎర్తుల కన్నా కంచె లేకపోవడంతో మూగజీవాలు సైతం మృత్యువాత పడుతున్నాయి. పశుగ్రాసం కోసం వెళ్లే పశువులు, ఇంట్లో భార్యాభర్తల గొడవ పడి ఆత్మ హత్య చేసుకోవడానికి వీలుగా ట్రాన్స్ ఫార్మర్లు అందుకు అనుగుణంగా అందుబాటులో ఉన్నాయనీ ప్రజల నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు వివిధ పత్రికల్లో ట్రాన్స్ ఫార్మర్లకు కంచెలు ఏర్పాటు చేయకపోవడంపై కథనాలు ప్రచురితమైనా విద్యుత్ అధికారుల్లో మాత్రం చలనం కనిపించడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పుల్లల చెరువు మండల కేంద్రంలో కటివీరన్న చెరువు కట్ట మీద, రాములయం, పోలీస్ స్టేషన్ సెంటర్‌లలో నిత్యం ప్రజలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ సెంటర్‌లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లతో ప్రమాదం పొంచి ఉంది. నాలుగు ప్రాంతాల్లో జనసంచారం ఎక్కువగా ఉంటుంది. ట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మలు రోడ్డుకు దగ్గరగా ఉండడంతో రోడ్డుకు ఆనుకొని ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో నుంచి నడిచి వెళుతున్నప్పుడు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. అదే విధంగా మండల పరిధిలోని కాటి వీరన్న చెరువు అలుగు లో బ్రహ్మం గారి గుడి వెనకల రోడ్డుకు ఆనుకొని ట్రాన్స్‌ఫార్మరు ఉంది. సమీపంలోనే రజకుల వీధి ఉంది. దీంతో అటువైపుగా పిల్లలు,పెద్దలు వెళుతుంటే ఏ క్షణంలో ఏప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదభరితంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల వద్ద పశువులు మృత్యువాత పడే అవకాశాలు ఉన్నాయని మండలంలోని ప్రజలు పేర్కొంటున్నారు.

**విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడాలి :** మండల కేంద్రంలోని ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని గతంలో ఎన్నోసార్లు ప్రజలు విన్నవించుకున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు పేర్కొంటున్నారు. విద్యుత్ అధికారులు ఎలక్ట్రికల్ బిల్లులు వసూలు చేయడంలో చూపిన శ్రద్ధ వాటి మరమ్మత్తులపై చూపడం లేదని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అన్నా క్యాంటీన్‌కు ఆర్థిక సాయం

**రూ.50 వేలు విరాళం అందజేసిన ఎస్సై**

**ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌కు నగదు అందజేత**





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)**

ఒంగోలు నగరానికి చెందిన సబ్ ఇన్స్‌పెక్టర్ బాబురావు అన్నా క్యాంటీన్ నిర్వహణకు రూ.50వేల విరాళాన్ని అందజేసారు. ఆదివారం ఒంగోలు ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావును కలిసి నగదు రూపంలో అందించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ నిర్వహణకు సాయం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సై బాబురావు మాట్లాడుతూ ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు ఐదు రూపాయలకే భోజనాన్ని అందించే మహోన్నత సేవా కార్యక్రమంలో తన వంతు సాయం అందించే అవకాశం రావడం చాలా సంతృప్తిని కలిగించిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కెజిబివి విద్యార్థినులకు ఎన్‌సిసి కోర్సు ఒక వరం





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 14)**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఎన్ సి సి కోర్సు ప్రవేశపెట్టడం విద్యార్థులకు ఒక వరం లాంటిదని క్రమశిక్షణ కలిగిన భావి భారత పౌరులను నిర్మించడంలో ఎన్‌సీసీ కోర్సు పాత్ర విశిష్టమైనదని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి తాలూకా యూనిట్ అధ్యక్షులు పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ రమేష్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేసారు. ప్రకాశం జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో కొత్తగా ఎన్.సి.సి యూనిట్ లు ఏర్పాటుకు అనుమతించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు, ఎన్ సి సి యూనిట్‌లు రావడానికి కృషి చేసిన జిల్లా ఉన్నత అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్.సి.సి కోర్సు విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించుటతో పాటు దేశం పట్ల వారి బాధ్యతలను తెలియజేస్తుందని విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించి వారిని రేపటి సైనికులుగా, విద్యావేత్తలుగా, చక్కటి భావి భారత పౌరులుగా ఎదగడానికి ఎన్.సి.సి కోర్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా కష్టపడి పనిచేసే తత్వాన్ని విద్యార్థులకు అలవాటు చేస్తుందన్నారు. ఎన్నో విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్న ఎన్‌సిసి కోర్సును ఏపీ మోడల్ స్కూల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా ఏర్పాటుకు జిల్లా ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని వారు కోరారు.



# మంత్రి నిమ్మలతో ఎమ్మెల్యే సోమిరెడ్డి భేటి



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 14)**

నెల్లూరు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదివారం భేటీ అయ్యారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు తదితర అంశాలపై చర్చించారు.



# ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయం

**మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి**





**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 14)**

వెనుకబడిన పలనాడు ప్రాంతంలో ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సతీమణి శోభారాణి అన్నారు. ఆదివారం వెల్దుర్తి మండల క్షేత్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంజిరెడ్డి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెనుకబడిన పల్నాడు ప్రాంతంలోని ప్రజలు మెరుగైన వైద్య సేవలకు దూరంగా ఉన్నారని, వారికి వారి ప్రాంతాల వద్దకు వచ్చి పలు రకాల టెస్టులను ఉచితంగా నిర్వహించి సలహాలు ఇవ్వడంతో పాటు కొద్ది మేర మందులు ఇవ్వడం అభినందనీయమన్నారు. ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్లు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

## మంత్రి నిమ్మలను కలిసిన కోటంరెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 14)

నెల్లూరు ఆర్అండ్బీ గెస్ట్ హౌస్‌లో జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడుని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొమ్మరపూడి లిఫ్ట్ ఇరిగేషన్, కొండ్లపూడి లిఫ్ట్ ఇరిగేషన్, దేవరపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం లకు సంబంధించిన సమస్యలను వివరించి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కోరారు. అంతేగాక ఇరిగేషన్ కాలువలు పూడికతీతలు, తూములు, గేట్లకు మరమ్మతులకు సంబంధించి ఆపరేషన, మెయింటెనెన్స్ పనులను చేపట్టాలని కోరుతూ టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వినతిపత్రం ఇచ్చారు. నెల్లూరు రూరల్ ఇరిగేషన్ సమస్యలపై సానుకూలంగా జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు.

## అన్నా క్యాంటీన్‌కు బాపూజీ కాంప్లెక్స్ కమిటీ సాయం

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లకు అందచేసిన బాపూజీ కాంప్లెక్స్ కమిటీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)

గత ప్రభుత్వంలో స్థానిక ఒంగోలు నగరంలో ఏర్పాటు చేసిన 4 అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చేయగా, వైసీపీ ప్రభుత్వం వచ్చాక జగన్ రెడ్డి అన్న క్యాంటీన్‌లను పూర్తిగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టాడు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రభుత్వం చేత నడిపించేంత వరకు ఉండకుండా పేదల ఆకలి తీర్చేందుకు నగరం లోని 4 అన్నా క్యాంటీన్ వద్ద దామచర్ల జనార్దన్ వారి సొంత నిధులు, దాతల సహకారంతో పునః ప్రారంభించారు. దాతలు తమ వంతుగా ఆర్థిక సాయాన్ని అందిస్తూ వస్తున్నారు. దీంతో గత 28 రోజులుగా ఒంగోలు నగరంలో వున్న నాలుగు అన్నా క్యాంటీన్‌ల వద్ద అన్నదానం నిర్విరామంగా కొనసాగుతూ చాలామంది పేదలకు జనార్దన్ ఆకలి తీరుస్తున్నారు. ఈ సందర్భంగా ఈరోజు బాపూజీ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటిన్‌కు రూ.50వేలు సాయం చేశారు.

## ఘనంగా ప్రారంభమైన గోంగూర హొటల్





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 14)

నెల్లూరు నెల్లూరు నగరంలోని అన్నమయ్య సర్కిల్, డీమార్ట్‌కు వెళ్లే దారిలో గోంగూర హొటల్ ఘనంగా ప్రారంభమైంది. ఈ హొటల్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గోంగూర హొటల్ యాజమాన్యం మాట్లాడుతూ ఈ హొటల్ నందు టిఫిన్, భోజనం, వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ ఈ హొటల్ నందు లభిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ హొటల్లో ఫ్యామిలీతో వచ్చి రుచికరమైన భోజనాన్ని చేయవచ్చునని తెలిపారు. నెల్లూరు ప్రజలు గోంగూర హొటల్‌ను ఒక్కసారైనా సందర్శించవలసిందిగా ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లి, గోంగూర హొటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

### ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్

### చదువుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన 127 మంది విద్యార్థులకు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలు అందజేత











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)

పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా విద్యార్థులకు ప్రోత్సాహకాలు, ప్రశంసా పత్రాలను ఆదివారం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ ఒంగోలులోని పోలీస్ కళ్యాణ మండపంలో అందజేశారు. ప్రకాశం జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న అన్ని విభాగాల కుటుంబాలలో (పోలీస్, హొమ్ గార్డ్, డిపిఓ, (అవుట్ సోర్సింగ్) ఒకటి నుంచి పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, క్రీడా విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన 127 మంది విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను వారి తల్లిదండ్రుల సమక్షంలో ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు కుటుంబాలకు చెందిన ఎక్కువ మంది ఉత్తమ ఫలితాలు సాధించటం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని మంచి మార్కులు సాధించారని, భవిష్యత్తులో కూడా ఇంకా బాగా చదువుకొని ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు వారి చదువుల్లో క్రమ శిక్షణ, హేతుబద్దత, విశ్లేషణను అలవరుచుకోవాలని విద్యార్థులు వారి కిష్టమైన రంగాల్లో నిర్దిష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలన్నారు. చక్కని ప్రణాళికలు రూపొందించుకొని బంగారు భవిష్యత్తు వైపు బాటలు వేసుకోవాలని, ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుందని దానిని గుర్తించినట్లయితే ఏదైనా సాధించగలరన్నారు. పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని, కుటుంబంతో గడపడానికి చాలా తక్కువ సమయం ఉన్నప్పటికీ వారి పిల్లల చదువుల కోసం మంచి గైడెన్స్ ఇస్తూ అన్ని వసతులు సమకూరుస్తున్నారని తల్లిదండ్రులను అభినందించారు. పిల్లలు బాగా చదువుకుని వారి తల్లిదండ్రులకు, జిల్లాకే కాక, దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చదువు పరంగా ఏదైనా అవసరం వచ్చినపుడు తనను సంప్రదించవచ్చన్నారు. తొలుత పర్సనాలిటీ డెవలప్మెంట్ నిపుణులు ఒంగోలుకు చెందిన వెల్ విషర్ శంకర్ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ఆనందం, వ్యక్తిత్వ వికాసం, బాడీ లాంగ్వేజ్, మాట్లాడే తీరు, లక్ష్యం, కాన్సన్ట్రేషన్ మరియు పలు విషయాలు గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్‌బాబు, ఏవో యం సులోచన, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ కెవి రాఘవేంద్ర, డీసీఆర్బీ సీఐ బీమా నాయక్, పిసిఆర్ సీఐ వెంకటేశ్వరరావు, ఆర్ఐలు సీతారామిరెడ్డి, రమేష్ కృష్ణ, రమణరెడ్డి, డీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జీపిఎస్ గెజిట్ నోటిఫికేషన్ పత్రాలు దహనం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షగా ఉంటే, దానికి విరుద్ధంగా గత ప్రభుత్వం జిపిఎస్ అమలు చేస్తానని చెప్పిన పోరాటాలు ఫలితంగా తాత్కాలికంగా జీవోను విడుదల చేయలేదని,ఇప్పుడు బ్యాక్ డేట్‌తో జిపిఎస్ అమలు చేస్తూ రాజపత్రాన్ని విడుదల చేయటం దుర్మార్గమని, అందుకు నిరసనగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి బాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పొదిలి యుటీఎఫ్ ఆఫీస్ వద్ద జీపీస్ గెజిట్ నోటిఫికేషన్ పత్రాలను దహనం చేసినట్లు యుటిఎఫ్ జిల్లా సహా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. 2023 అక్టోబర్ నుంచి సిపిఎస్ ఉద్యోగులందరినీ జిపిఎస్‌లోకి తెస్తూ రాజపత్రాన్ని ఇప్పుడు విడుదల చేయటం ఉద్యోగ ఉపాధ్యాయులు మోసపుచ్చుటమేనని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ రాజ పత్రాన్ని రద్దు చేయాలని ,తక్షణం పాత పెన్షన్‌ని పునరుద్ధరించడానికి కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2017లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57ని తక్షణం అమలు చేసి 2003 డిఎస్సీ ద్వారా అపాయింట్ అయిన ఉపాధ్యాయులందరినీ తిరిగి పాత పెన్షన్‌లోకి పునరుద్ధరించడానికి కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పి రమణారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి బుజ్జి బాబు, పొదిలి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సానికొమ్ము సత్యనారాయణ రెడ్డి, పాలడుగు వెంకటేశ్వర్లు కొనకనమిట్ల ప్రధాన కార్యదర్శి ఎస్ కామేశ్వరరావు, మర్రిపూడి మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు, పి శ్రీనివాసులరెడ్డి, సింగంపల్లి సుబ్బారావు, బాల కాశిరెడ్డి, ఖాసింసా, సుబ్బారావు, వనిపెంట రమేష్, శివారెడ్డి, వై గురవయ్య జూపల్లి వెంకటేశ్వర్లు, గంట ఆంజనేయులు రెడ్డి, భీమ్ పార్టీ శ్రీనివాసులు రెడ్డి, టిసిహెచ్ బాబురావు, బూదాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)
ఒంగోలు నగరంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాలలో ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. తొలుత ఒంగోలు నగరంలోని 15వ డివిజన్ నందు శివం ఫౌండేషన్ వారి 2వ వార్శికోత్సవ పాల్గొని అనాధలకు అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని 6వ డివిజన్‌లోని దేవర ఇంటి వద్ద కొటారి వారి మొక్కులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని 15వ డివిజన్ పార్క్ వద్ద ఆషాడ మాసం సందర్భంగా బోడా రామకృష్ణ ఏర్పాటు చేసిన చండియోగం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండవ మురళీకృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి గెలుపు కోసం మొక్కులు తీర్చుకున్న పలణి స్వామి




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జులై 14)
ముత్యాలమ్మ గుడి వీధిలోని దోబీ ఘాటు వద్ద ఉన్న "కరిమారియమ్మ" గుడిలోని పూజారి పలణి స్వామి ఐ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలుపు కోసం మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా బొజ్జల రిషిత రెడ్డి పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ కోరిన వెంటనే కోర్కెలు తీర్చే కొలువు బంగారం కరిమారిమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనందదాయకమని,అద్భుత శక్తి గల తల్లి అని కొనియాడారు. వచ్చిన భక్తులకు పసుపు, కుంకుమ,గాజులు అందజేశారు. అదేవిధంగా దోబీ ఘాట్ వద్ద ఉన్న ఆ ప్రాంతవాసులు అక్కడ ఉన్న సమస్యలను రిషితా రెడ్డి దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే స్పందిస్తూ దోబీ ఘాట్ మరమ్మతులు, అదే విధంగా డ్యాం పైన ఆకతాయిలా ఆగడాలకు అడ్డుకట్ట వేసే విధంగా తక్షణ చర్యలు తీసుకుంటామని శాంతి భద్రతలు విఘాతం కల్పించే పని ఎవరు చేసినా ఉపేక్షించేది ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా విధానంలో లోటుపాట్లు సంఘాలతో చర్చించాలి

## ఆపస్ వినతి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)
విద్యా విధానంలో జరుగుతున్న విషయాలను, లోటుపాట్లను ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి సిహెచ్ శ్రావణ కుమార్ అన్నారు. ఒంగోలులోని సంఘ కార్యాలయంలో జరిగిన జిల్లా కోర్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాలలు ప్రారంభమైనందున బదిలీలు, ప్రమోషన్లు షెడ్యూల్ విడుదల చేయాలని, ప్రభుత్వం ఉత్తర్వులు 117 ఉపసంహరించుకుని మూడు, నాలుగు, ఐదు తరగతులను ప్రాథమిక పాఠశాలలో కలపాలన్నారు. ప్రాథమిక విద్యను మాతృభాషలో బోధన చేయాలని కోరారు. 9, 10 తరగతుల హిందీ పుస్తకం పై పునరాలోచన చేయాలన్నారు. మనది హిందీ ప్రాంతము కాదు కాబట్టి సులభతరమైన హిందీ ప్రవేశపెట్టాలని, డిజిటల్ లెసన్ ప్లాన్స్ వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వాలని, ఉపాధ్యాయుడు స్వేచ్ఛగా పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతి దాంట్లోనూ రాజకీయ జోక్యం కూడదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు 60 మేరకు ప్రాథమికోన్నత పాఠశాలలకు మంజూరు చేసిన స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి ఒకటి, రెండులకు సమాన పని విభజన చేయాలని, అంతర్ జిల్లా బదిలీలు,అంతర్ రాష్ట్ర బదిలీలు కూడా చేపట్టాలని, బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను దూరంగా ఉంచాలని, గత ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయులపై ఉన్న కేసులను ఎత్తివేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కె మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి టి దిలీప్ చక్రవర్తి, సంపర్క్ అధికారి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా బాధ్యులు బి గుణ ప్రసాద్, వి చంద్రశేఖర్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పతాక ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 14)
కందమూరు గ్రామం, నెల్లూరు రూరల్ నందు జనసైనికులు ప్రసాద్,మస్తాన్,ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా నిర్దేశకులు వేముల పాటి అజయ్ పర్యవేక్షణలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఘనంగా జనసేన పతాక ఆవిష్కరణ చేసారు. అనంతరం స్థానికుల నడుమ కేక్ కట్ చేసి డిప్యూటీ సీఎం గా అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌గా గెలిచిన ఆనందాన్ని గ్రామస్తులతో పంచుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నూటికి నూరు శాతం విజయం సాధించిన తరువాత ప్రతికూల పరిస్థితులలో పార్టీ తరుపున నిలబడి స్థానిక ఎన్నికల లో నిలబడిన ఈ గ్రామంలో జెండా ఆవిష్కరణ చేయటం సంతోషంగా ఉందన్నారు. పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్ఫూర్తి తో ఈ గ్రామస్తులు తమ స్కూలు టీచర్ల విషయంలో, గుంతల రోడ్ల విషయంలో జనసేన పార్టీ తరపున పోరాడారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామం లో పార్టీ జెండా ఆవిష్కరించి గ్రామాల అబివృద్ధికి పాటుపడుతామన్నారు. నెల్లూరు రూరల్ హాట్రిక్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహకారంతో గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసేన నాయకులు రాము, సుధా మాదవ్, సురేష్, మస్తాన్, ప్రసాద్, శేఖర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో ఆటో డ్రైవర్ మృతి

## బిక్కుబిక్కుమంటున్న పిల్లలు

## అండగుండాల గ్రామంలో ఘటన



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, జులై 14)
తిరుపతి జిల్లా తడ మండలం అండగుండాల గ్రామంలో నత్తం వెంకటరమణ (తండ్రి) చెంగయ్య(38)రాత్రి సమయంలో నిద్రిస్తుండగా గుండెపోటుతో నిద్రలోనే చనిపోయాడు. ఆటో తోలుకుంటూ జీవనం సాగిస్తున్న వెంకటరమణకు ఇద్దరు పిల్లలు. రాత్రి 11 గంటల సమయంలో గుండెల్లో నొప్పి ఉందని భార్యకు చెప్పాడు. తెల్లవారిన తర్వాత తన భర్తను ఎంత నిద్ర లేపుతున్నా లేవకపోవడంతో బిగ్గరగా అరుస్తూ చుట్టుపక్కల వాళ్ళని పిలిచి చూసే సరికి అప్పటికే చనిపోయి ఉన్నాడని లబో దిబోమంటూ గుండులు బాదుకుంటూ రోదిస్తున్నారు. అతనికి ఇద్దరు పిల్లలని ప్రభుత్వం వారే వాళ్ళని ఆదుకోవాలని చుట్టుపక్కల ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా ప్రారంభమైన బీ ఫార్మ్ ఫ్రెష్ సూపర్ మార్కెట్




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 14)
నెల్లూరు నగరంలోని వనంతోపు సెంటర్‌లో ఘనంగా బి ఫార్మ్ ఫ్రెష్ సూపర్ మార్కెట్ ప్రారంభమైంది. బి ఫార్మ్ ఫ్రెష్ సూపర్ మార్కెట్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా, తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బి ఫార్మ్ ఫ్రెష్ సూపర్ మార్కెట్ యాజమాన్యం మాట్లాడుతూ ఈ సూపర్ మార్కెట్ నందు అన్ని రకాల నిత్యావసర సరుకులు, కూరగాయలు, పండ్లు ఈ సూపర్ మార్కెట్ నందు దొరుకుతాయని తెలిపారు. ఇచ్చుట హోల్ సేల్ ధరలకే అన్ని వస్తువులు దొరుకుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నెల్లూరు ప్రజలు ఈ సూపర్ మార్కెట్ నందు షాపింగ్ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్ బాబు, విక్రమ్, సూపర్ మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి వేడుకలకు గునుపూడి భాస్కర్‌కు ఆహ్వానం





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)**

గురు పౌర్ణమి వేడుకల్లో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ కుటుంబ సమేతంగా పాల్గొనాలని సాయిబాబా ఆలయాల కమిటీ సభ్యులు ఆహ్వానించారు. గునుపూడి నివాసంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని వీరభద్ర స్వామి దేవస్థానంలోని శ్రీ షిరిడి మందిరం కమిటీ సభ్యులు, అంకాల పరమేశ్వర దేవస్థానం వీధిలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు అందించారు. సాయిబాబా ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని గునుపూడి భాస్కర్ ను సాయిబాబా ఆలయాల కమిటీ సభ్యులు కోరారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సహకారంతో సాయిబాబా ఆలయాల అభివృద్ధికి పాటుపడతారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో షిరిడి సాయిబాబా మందిరాల ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మానవత ఆధ్వర్యంలో అంత్యక్రియలకు సాయం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 14)**

పొదిలి పట్టణంలో నేతపాలెంలో నీలం చిన్నకోటయ్య అకాల మరణం చెందడం వలన మానవతా సభ్యులు అందరూ కలిసి వారి మట్టి ఖర్చుల నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పొదిలి శాఖ చైర్మన్ మువ్వల పార్థసారథి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ పొదిలి శాఖ ప్రెసిడెంట్ సామంతపూడి నాగేశ్వరావు చేతుల మీదగా అందించారు. కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కాకునూరి ఎలమందరెడ్డి, పొదిలి శాఖ కార్యదర్శి బండి అశోక్, జాయింట్ కార్యదర్శి భూమా సుమంత్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ అమ్మవారిశాల శ్రీను పాల్గొన్నారు.



# కాపులందరూ ఐక్యంగా ఉండాలి

## సామాజికంగా, వెనుకబడిన విద్యాపరంగా ఎదిగేందుకు ప్రయత్నించాలి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)**

కాపులందరూ ఐక్యంగా ఉండాలని, సామాజికంగా, వెనుకబడిన విద్యాపరంగా ఎదిగేందుకు ప్రయత్నించాలని కాపు నేతలు అన్నారు. ఆదివారం కాపు సంఘం ఆధ్వర్యంలో కాపు సంఘం జిల్లా కార్యాలయంలో ఒంగోలు నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్న డివిజన్‌కు ఇద్దరు చొప్పున 50 డివిజన్‌లలోని కాపు సోదరులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాపు సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల సంజీవ కుమార్, తంజావూరు శ్రీనివాసమూర్తి, గంది శ్రీనివాసరావు, వుమ్మిడిశెట్టి శ్రీనివాసరావు, బి. రామ్ రాజ్ కుమార్, నరహరి సాంబయ్య, తోటకూర చిన్న వెంకట్రావులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రతి వ్యక్తి ఎంతో కొంత ఎదుటి వారికి సహాయ, సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్‌లో 11మందితో కమిటీ వేసి వారంలోగా కాపు సంఘం కార్యాలయానికి చేర్చాలన్నారు. ఇది సమిష్టి కృషితోనే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పోలు శ్రీనివాసరావు, చెన్నంశెట్టి శివ, లింగిశెట్టి సుబ్బారావు, త్రిపురం శ్రీధర్, పూల శ్రను, పసుపులేటి వాసు, పసుపులేటి నారాయణ, కోడె నాగరాజు, వాసాని అంకబాబు, టైలర్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో హనుమత్ హోమం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 14)**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కొలువైన శ్రీగిరి క్షేత్ర పాలకుడు శ్రీ అభయాంజనేయ స్వామి వారి 54వ ఆగమన ఆరాధనోత్సవాలలో భాగంగా ఆదివారం అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో హనుమత్ హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. విష్ణు సహస్ర నామ పారాయణలో పలువురు భక్తులు పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్యనిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



**15న జరిగే కార్యక్రమాలు :**

అభయాంజనేయ స్వామి వారి ఆగమన ఆరాధన ఉత్సవాలలో భాగంగా ఈ నెల 15వ తేదీ సోమవారం ఉదయం 8 గంటలకు ప్రముఖ హనుమదుపాసకులు డాక్టర్ పరాంకుశం కేశవాచార్యులచే సుందరకాండ పారాయణ కార్యక్రమం జరుగుతుందని శ్రీగిరి ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా రొట్టెల పండుగ కమిటీ ప్రమాణ స్వీకారోత్సం

- ముఖ్య అతిధులుగా పాల్గొన్న మంత్రులు నారాయణ, ఆనం
- దర్గా కమిటీచే ప్రమాణ స్వీకారం చేయించిన మంత్రులు
- అందరి సమన్వయంతో పని చేసి రొట్టెల పండుగను విజయవంతం చేయండి
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి
- దర్గా కమిటీ, అధికారుల్ని ఆదేశించిన మంత్రులు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూలై 14)**

నెల్లూరు బారా షహిద్ దర్గాలో... రొట్టెల పండగ ఫెస్టివల్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం.ఘనంగా జరిగింది. ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిలు, టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లు విచ్చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రులకు దర్గాకమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా రొట్టెల పండుగా పోస్టర్ ను ఆవిష్కరించారు. తదనంతరం 70 మంది దర్గా కమిటీ సభ్యులచే మంత్రులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిలు మాట్లాడుతూ అందరు సమన్వయంతో పని చేసి, ఐదు రోజులపాటు జరిగే రొట్టెల పండుగను విజయవంతం చేయాలని సూచించారు. పండుగకి లక్షలాది మందిగా వచ్చే భక్తులకి ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్గా కమిటీ తోపాటు.జిల్లా యంత్రాంగం, పోలీసు అధికారులు, కార్పొరేషన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఏర్పాట్లు చేయాలని మంత్రులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, ఇతర ముఖ్యనేతలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆడవారు కలోంజీ సీడ్స్ తింటే ఈ సమస్యలన్నీ దూరం..

కలోంజీ సీడ్స్.. ఇది జీలకర్రలో ఓ రకం. దీనినే నల్ల జీలకర్ర అంటారు. ఇందులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. దీనిని తీసుకోవడం వల్ల లివర్ బలంగా మారుతుంది. జీర్ణక్రియ మెరుగ్గా మారి నొప్పులు తగ్గుతాయి. ఇందులో యాంటీ మైక్రోబియల్ , యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇవి ఇమ్యూనిటీని పెంచుతాయి షుగర్, హైబీపి, క్యాన్సర్ వంటి సమస్యల్ని దూరం చేస్తాయి.



**కలోంజిలోని పోషకాలు..** కలోంజీలో కార్బహైడ్రేట్స్, ప్రోటీన్స్, ఒమేగా 3, విటమిన్స్ ఎ, సి, బి12లు ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉన్నాయి. వీటిని తినడం వల్ల ఆడవారికి చాలా లాభాలున్నాయి.


**పీరియడ్స్ టైమ్‌లో ఏ ఎక్సర్‌సైజ్ చేస్తే మంచిదంటే..??**



**సంతానోత్పత్తి..** గర్భం దాల్చాలనుకునే ఆడవారికి ఇది అద్భుతులంగా పనిచేస్తుంది. పునరుత్పత్తి వ్యవస్థను ఆరోగ్యంగా చేసి సంతానోత్పత్తిని పెంచే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఇందులో ఉన్నాయి.

**నొప్పి నివారణిగా..** దీర్ఘకాలిక శోథ సమస్య అయిన ఆర్థరైటిస్‌తో బాధపడుతున్న ఆడవారికి ఇది చాలా మంచిది. రెగ్యులర్‌గా తీసుకుంటే మంటని తగ్గిస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది.

**వెయిట్ లాస్..** బరువుని తగ్గించడంలో కలోంజీ హెల్ప్ చేస్తుంది. ఇవి జీవక్రియని కంట్రోల్ చేసి ఆకలిని తగ్గిస్తాయి. ఇన్సులిన్ సెన్సెటివిటీని పెంచుతాయి. పాలిసిస్టిక్ ఒవేరియన్ సింద్రోమ్‌ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. కలోంజీ సీడ్స్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. అతిగా తినాలనే కోరికల్ని తగ్గిస్తాయి. ఇవి రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను మెరుగ్గా చేస్తాయి. హెల్దీ వెయిట్‌ని మెంటెయిన్ చేస్తాయి.




**హార్మోన్ల ఇన్‌బ్యాలెన్స్..** కలోంజీ హార్మోన్ల అసమతుల్యతని బ్యాలెన్స్ చేస్తుంది. పీరియడ్స్ రెగ్యులర్‌గా లేని వారికి ఇది చాలా మంచిది. దీంతో పాటు మెనోపాజ్ టైమ్‌లో వచ్చే కొన్ని సమస్యల్ని తగ్గిస్తుంది. హార్మోన్స్ కంట్రోల్‌లో ఉంటాయి. దీంతోపాటు మానసిక సమస్యలు, ఇరెగ్యులర్ పీరియడ్స్ దూరమవుతాయి.

**అందానికి..** కలోంజీలో చర్మాన్ని కాపాడే లక్షణాలు ఉన్నాయి. అకాల వృద్ధాప్య సంకేతాలని నిరోధించే అవసరమైన కొవ్వు ఆమ్లాలు ఉన్నాయి. ఇవి స్కిన్ ఇన్‌ఫ్లమేషన్ వల్ల వచ్చే పొక్కులు, దురదలు, దద్దుర్ల నుండి ఉపశమనాన్ని ఇస్తుంది. కలోంజీలో సూర్యరశ్మి రక్షణ గుణాలు ఉన్నాయి. వీటితో తయారు చేసిన నూనె జుట్టు కుదుళ్ళని బలంగా చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి పెరిగేలా చేస్తుంది. దీనిని రెగ్యులర్‌గా వాడితే జుట్టు రాలడం తగ్గి పొడుగ్గా పెరుగుతుంది. అదే విధంగా, చర్మానికి సాగే, యంగ్‌లా కనిపించేలా చేస్తుంది.

# శంఖాన్ని ఊదితే గుండె సమస్యలు రావా..

హిందువుల ప్రతి పూజ, కార్యక్రమంలో శంఖాన్ని ఊదుతారు. ఈ శంఖానికి ముఖ్య స్థానం ఉంది. దీనిని ఊదడం వల్ల మతపరమైన మాత్రమే కాకుండా శాస్త్రీయ ప్రాముఖ్యత కూడా ఉంది. దీనిని ఊదడం వల్ల ఇంట్లో నెగెటీవ్ ఎనర్జీ దూరమవుతుందని చెబుతున్నారు. ఇవే కాకుండా శంఖంతో మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని ఆయుర్వేదం చెబుతోంది.

**కంటి ఇన్ఫెక్షన్..** కంటి ఇన్ఫెక్షన్స్ వస్తే శంఖంలో నీటిని తీసుకుని వాటితో కళ్ళని క్లీన్ చేయండి. ఇలా చేస్తే రిలీఫ్ ఉంటుంది. దీంతో పాటు దృష్టి సమస్యలు దూరమవుతాయి. రాత్రంతా శంఖంలో ఉంచిన నీటితో మరికొన్ని సాధారణ నీటిని కలిపి కళ్ళని కడగడం చేయండి. కంటి సమస్యలు చాలా వరకూ తగ్గిపోతాయి.

**గుండె సమస్యలు ఎందుకొస్తాయి..??**

**ఎముకల్లో బలం..** శంఖంలో కాల్షియం, సల్ఫర్, పాస్ఫరస్ వంటి మూలకాలు ఉంటాయి. శంఖం నీటిని తీసుకుంటే ఎముకలు దృఢంగా మారతాయి. ఇది దంతాలకు కూడా మంచిది. ఇదే కాకుండా శరీరంలోనే ఎన్నో భాగాలకు మేలు చేస్తుంది.

**చర్మ సమస్యలు..** శంఖం ఊదితే చర్మ సమస్యలు దూరమవుతాయి. అదే విధంగా, శంఖాన్ని నీటితో నింపి ఉదయాన్నే ఈ నీటితో స్కిన్‌ని మసాజ్ చేస్తే అలర్జీ, దురద, తెల్లమచ్చల వంటివి తగ్గుతాయి.





**ఇమ్యూనిటీ..** శంఖాన్ని ఊదితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. మానసిక ఒత్తిడి దూరమవుతుంది. బీపి, షుగర్, జీర్ణక్రియ, ముక్కు, చెవుల సమస్యలు నయమవుతాయి. శంఖంలోని నీరు తాగితే అనేక వ్యాధులు చాలా సమస్యలు దూరమవుతాయి.

**గుండె ఆరోగ్యం..** శంఖం ఊదితే ఊపిరితిత్తుల నుంచి కలుషిత గాలి తొలగిపోయి శరీరానికి శక్తి అందుతుంది. వ్యాధి క్రిములు తగ్గిపోతాయి. శంఖాన్ని రెగ్యులర్‌గా ఊదడం వల్ల గుండె పోటు వంటి సమస్యలు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు.

**ఎలా ఊదాలి..**

ముందుగా శంఖాన్ని గట్టిగా పట్టుకోవాలి.

నోటిని ఓ పక్కకి తీసుకురండి.

ముందుగా ఊపిరితిత్తుల నిండుగా గాలిని నింపి ముక్కుతో డీప్ బ్రీథ్ తీసుకోండి.





శంఖాన్ని పెదవులపై పెట్టి ఊదండి.

బుగ్గలని గాలితో నింపొద్దు. గాలి మెల్లిగా ఊపిరితిత్తుల నుంచి పెదవుల ద్వారా బయటికి రావాలి. సౌండ్ ఒకేలా రావాలంటే రెగ్యులర్‌గా గాలిని ఒకే విధంగా బయటకి పంపండి.



# ఉప్పు ఎక్కువగా తీసుకుంటే ఈ సమస్యలు తప్పవ్..



ఉప్పు ఆరోగ్యానికి ముప్పు అని చాలా మందికి తెలుసు. దీని వల్ల హైబీపి, గుండె జబ్బులు, మూత్ర పిండాల సమస్యలు వస్తాయి. కాబట్టి, ఉప్పుని తక్కువగా తీసుకోవడం మంచిది. ఉప్పు లేకుండా కూరలు రుచి ఉండవు. నిజమే.. కానీ, ఉప్పు ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. కాబట్టి, ఉప్పు ఎక్కువగా తీసుకుంటే కలిగే సమస్యలేంటో తెలుసుకోండి.

**కడుపు ఉబ్బరం..** ఉప్పు ఎక్కువగా తీసుకుంటే శరీరంలో నీరు నిలుస్తుంది. ఎక్కువ ఉప్పు తీసుకుంటే శరీర ద్రవాల బ్యాలెన్స్ దెబ్బతింటుంది. ఇది కడుపు నొప్పి, అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా, కడుపు నొప్పి వస్తుంది. శరీరంలో సోడియం ఎక్కువగా ఉన్నప్పుడు దానిని పలుచన చేయడానికి శరీరం నీటిని నిలుపుకుంటుంది. దీని వల్ల కణజాలం ఉబ్బి విస్తరిస్తుంది. అందుకే, ఉప్పు తక్కువగా తినడం మంచిది.



**అతి మూత్రం..** ఉప్పు ఎక్కువగా తీసుకుంటే కిడ్నీలు ప్రేరేపితమవుతాయి. దీని వల్ల అవి సాధారణం కంటే ఎక్కువ మూత్రాన్ని ఉత్పత్తి చేస్తాయి. అధిక దాహం, మూత్ర విసర్జన వంటి సమస్యలొస్తాయి. శరీరం అదనపు సోడియాన్ని తొలగించడానికి సరైన ద్రవ సమతుల్యతని నిర్వహించడానికి ప్రయత్నించినప్పుడు ఇది ఏర్పడుతుంది. సాధారణం కంటే ఎక్కువగా మూత్ర విసర్జన చేయాలనిపిస్తే శరీరంలో ఉప్పు స్థాయి ఎక్కువగా ఉందని అర్థం చేసుకుని తగ్గించేందుకు నివారణ చర్యలు తీసుకోండి.

**వాపు..** శరీరంలో నీటి బ్యాలెన్స్ కాపాడుకోవడంలో సోడియం కీ రోల్ పోషిస్తుంది. కానీ, ఎక్కువ ఉప్పు శరీరంలో అసమతుల్యతని కలిగిస్తుంది. డీహైడ్రేషన్‌కి కారణమవుతుంది. ఎక్కువగా ఉప్పు తీసుకుంటే చేతులు, పాదాలు, చీల మండలంలో నీరు నిలుస్తుంది. ఎడెమా అని పిలిచే ఈ వాపు, శరీరం అదనపు సోడియాన్ని పలుచన చేయడానికి, బయటికి పంపేందుకు ప్రయత్నించినప్పుడు సంభవిస్తుంది. దీంతో శరీరం భాగాలు ఉబ్బినట్లుగా అవుతాయి.



**దాహం..** శరీరంలో అధిక ఉప్పు దాహం ప్రమాదాన్ని పెంచుతుంది. దాహం వేసేవారు సోడియం లెవల్స్‌ని చెక్ చేసుకోవడం మంచిది. ఉప్పు ఎక్కువగా తసీుకుంటే శరీరం డీహైడ్రేషన్‌కి గురై ఎక్కువగా నీరు తాగాలనిపిస్తుంది. మీకు విపరీతమైన దాహం వేస్తే తరుచుగా నీరు త్రాగితే అధిక ఉప్పు తీసుకోవడం వల్ల ఉండొచ్చు. ఇది ద్రవాల సరైన బ్యాలెన్స్‌ని పునరుదర్ధరించడానికి ప్రయత్నిస్తుంది. రక్తప్రవాహంలో అధిక సోడియం సాంద్రతలు దాహం అనుభూతిని సూచించడానికి మెదడుని ప్రేరేపిస్తాయి. అదనపు ఉప్పుని కరిగించడానికి శరీరాన్ని ఎక్కువ ద్రవాలను త్రాగడానికి ప్రేరేపిస్తుంది.

# ఈ ఫుడ్స్ తింటే కొలెస్ట్రాల్ తగ్గడమే కాదు.. గుండెకి మంచిది..

మన బాడీలో కొలెస్ట్రాల్ పెరిగితే చాలా సమస్యలొస్తాయి. అందుకే, కొలెస్ట్రాల్ పెరగకుండా చూసుకోవాలి. దీనికి హెల్దీ డైట్ మెంటెయిన్ చేయాలి. కొన్ని ఫుడ్స్ తీసుకోవాలి. అలాంటి ఫుడ్స్ తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ కంట్రోల్ అవ్వడమే కాదు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మరి అలాంటి ఫుడ్స్ ఏంటో తెలుసుకుని మీ డైట్‌లో యాడ్ చేసుకోండి.

**అవకాడో టోస్ట్..** పరిశోధనల ప్రకారం, అవకాడోలో మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి మీ బ్లడ్‌లో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. ఇందులో ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని రెగ్యులర్‌గా తీసుకుంటే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. దీనిని మనం బ్రేక్‌ఫాస్ట్‌లో తినొచ్చు. టోస్ట్‌పై అవకాడో గుజ్జుని వేసి పండ్లు, నట్స్ కూడా వేసి తినొచ్చు.

**కొలెస్ట్రాల్‌ని తగ్గించే టిప్స్..??**

**బీన్స్..** బీన్స్, హోల్ గ్రెయిన్స్ కూడా గుండెకి చాలా మంచిది. ఇందులో ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. శనగల వంటి వాటిని తినడం వల్ల హై కొలెస్ట్రాల్ తగ్గి గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. మధ్యాహ్న భోజనంలో కిడ్నీ బీన్స్, బ్లాక్ బీన్స్, సోయా బీన్స్, ఇలా వీటిని యాడ్ చేసుకుని తినండి.

**వెజిటేబుల్ సలాడ్..** క్యాబేజీ, పాలకూర, క్యారెట్ మూడు కూరగాయల్ని సలాడ్‌లా చేసుకుని తినొచ్చు. దీని వల్ల బాడీలోని హై కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. అవి పిండి లేని, హై ఫైబర్ వెజిటేబుల్స్. క్యాబేజీలో కరిగే ఫైబర్, స్టెరాల్స్ ఉంటాయి. ఇవి హై కొలెస్ట్రాల్‌ని బ్యాలెన్స్ చేస్తాయి. అన్నీ కూరగాయల్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి అందులో కొద్దిగా నిమ్మరసం, బ్లాక్ సాల్ట్ వేసి సలాడ్‌లా చేసి తినాలి.

**ఓట్స్..** ఓట్స్‌లో కూడా బీటా గ్లూకాన్ అని పిలిచే హై ఫైబర్ ఉంటుంది. ఇది ఫుడ్‌లోని కొలెస్ట్రాల్‌ని శరీరం గ్రహించకుండా చేస్తుంది. ఓట్స్ మీ గుండె చాలా మంచివి. ఇందులో ముఖ్యమైన విటమిన్స్, ఖనిజాలు ఉంటాయి. వీటిని పాలు లేదా నీటితో ఉడికించి అరటిపండు లేదా యాపిల్స్‌తో కలిపి తినొచ్చు.



**ముయెస్లి..** ఇవి చూడ్డానికి కాస్తా ఓట్స్‌లానే ఉంటాయి. కానీ, ఎన్నో పోషకాలను కలిగి ఉంటాయి. ఇందులో బీటా గ్లూకాన్ కంటెంట్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల హై కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఇది యాంటీ ఆక్సిడెంట్స్‌తో నిండి ఉంటాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరగవుతుంది. శరీరంలో మంటను తగ్గిస్తుంది. ఎనర్జీ లెవల్స్‌ని కూడా పెంచుతుంది. దీనిని రాత్రిపూట నీటిలో నానబెట్టి ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్‌లా తినండి.







